నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్ : ఆస్మాన్‌ఘడ్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. 11 కేవీ ఆర్టీఏ ఆఫీస్, 11 కేవీ డబీర్‌పురా ఫీడర్ల పరిధిలో ఉదయం 10 : 30 నుంచి మ ధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11 కేవీ శ్రీనగర్, 11 కేవీ రోషన్ డెయిరీఫామ్ ఫీడర్ల పరిధిలో మ ధ్యా హ్నం 2 : 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ పేర్కొన్నారు.

ఆర్కేపురం : మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. సిరినగర్ ఫీడర్ పరిధిలోని ఎల్బీనగర్, సిరీస్ రోడ్డు, మజీద్‌లైన్, ఆర్టీసీ కాలనీ, సిరినగర్, వాస్తు కాలనీ పరిసర ప్రాంతాలు, వాసవి కాలనీ ఫీడర్ పరిధిలోని వాసవి కాలనీ, ఆర్కేపురం, గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్డు నం.1 పరిసర ప్రాంతాలు, మన్సూరాబాద్ ఫీడర్ పరిధిలో వివేకానంద కాలనీ, బాలాజీనగర్, శైలజపురి కా లనీ, రాగాల ఎన్‌క్లేవ్ పరిసర ప్రాంతాలు, గణేశ్ నగర్ ఫీడర్ పరిధిలో గణేశ్‌నగర్, శివశంకర్ కా లనీ, రవిశంకర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, దత్తాత్రేయనగర్, గజ్జిస్వామి కాలనీ, సుప్రభాత్ కా లనీ, ఇష్ట కామేశ్వరి ఆలయం పరిసర ప్రాంతాలు, హనుమాన్‌నగర్, కుంట్లూర్, ప్రజయ్‌గూల్ మో హర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10:30 నుం చి మధ్యాహ్నం 1 గంట వరకు, గణేశ్ పురి ఫీడర్ పరిధిలోని విద్యుత్ నగర్ రోడ్డు నం.1,2,3,4,5, ద్వారకాపురం రోడ్డు నం.8 జీ,8 హెచ్, న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీ, ఇంద్రానగర్, రామాలయం పరిసర ప్రాంతాలు, విశాలాంధ్ర ఫీడర్ పరిధిలోని ఆనంద్‌నగర్, గోపాలకృష్ణపురం, ఇంద్రప్రస్థ కాలనీ, హనుమాన్‌నగర్, బీఆర్ఎఫ్ ట్రైనింగ్ సెంటర్, శివపురి కాలనీ, జైపూరి కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు, గణేశ్ దవాఖాన ఫీడర్ పరిధిలోని ప్రభాత్‌నగర్, సత్యనారాయణపురం, వైఎస్ఆర్ భవనం, గంగ దవాఖాన, అయ్యప్ప ట్రస్ట్, మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాలు, శ్రీనివాస కాలనీ ఫీడర్ పరిధిలోని రాక్‌హిల్స్, సాయిభవాని నగర్, శ్రీనివాస నగర్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు, భగత్‌సింగ్ నగర్ ఫీడర్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, ఇంద్రహిల్స్, జేస్వాల్ కాలనీ పరిసర ప్రాంతాలు, శివపార్వతి ఫీడర్ పరిధిలోని సన్‌రైస్ కాలనీ, తెలంగాణ నగర్, భూదాన్ కాలనీ, ఆర్.జి.కె.,శ్రీరామ్‌నగర్ కాలనీ, మంజీర లే అవుట్, హనుమాన్ నగర్, వై జంక్షన్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడుతుంది.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అగర్‌మియగూడలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, నవంబర్ 12 : ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అగర్‌మియగూడలో రైతులు ఏర్పాటు చేసిన సమావేశానికి వస్తుండగా వృద్ధులను చూసి కాసేపు ముచ్చటించారు. వారి వద్దకు వెళ్లి అవ్వ, తాత, పెద్దమ్మ అంటూ.. వరసలు పెట్టి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ హామీలు అమలు అయ్యాయా, పింఛన్లు వస్తున్నాయా అని అడిగారు. కేసీఆర్ ఇచ్చిన రూ. 2 వేలు తప్ప, సీఎం రేవంత్‌రెడ్డి ఇస్తా నన్న పింఛన్ రావడం లేదని వాపోయారు.

అన్ని వర్గాల వారిని మోసం చేశారు..

రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల వారిని మోసం చేసి అధికారంలోకి వచ్చిచ్చాడని, మహిళలకు రూ. 2500, విద్యార్థులకు మోపెడ్, రైతులకు రుణమాఫీ, రైతు బంధు ఇవ్వడంలో విఫలమైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి మాజీ సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మాజీ చైర్మన్ ర్యాపాకు ప్రభాకర్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, ఎలుక మేఘనాథ్ రెడ్డి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, సరికొండ వెంకటేశ్ గౌడ్, సురుసాని సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ, నవీన్, గుయ్యని సామయ్య, లిక్కి జంగారెడ్డి, దేవేందద్, నారాయణ, గణేశ్, కొండల్‌రెడ్డి, సంజీవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యాదిరెడ్డి, శ్రీకాంత్,గంగాపురం గోపాల్ రెడ్డి, యాదగిరి, దావుద్ పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలే నా బలగం

నీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, నవంబర్ 12 : నియోజకవర్గ ప్రజలే నా బలం, బలగం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో రూ. 36 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన నీటీ రోడ్డు పూర్తి అయింది. మంగళవారం ప్రజల రాకపోకలకు అనుసంధానం చేస్తూ చేపట్టిన కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి నీటీ రోడ్డును ప్రారంభించారు. డిఫెన్స్ కాలనీలో రూ. 80 లక్షల నిధులు సరిపోక నిర్మాణక్రమంలో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకుంటూ, అభ్యర్థనలు స్వీకరిస్తూ సకాలంలో సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

నిర్మాణ క్రమంలో నిధుల లేమితో నిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్.జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేక సురేందర్‌రెడ్డి, ప్రతినిధులు బాల్‌రాజ్, రాము, రవీందర్‌రెడ్డి, టి.కృష్ణారెడ్డి, వైవీ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోగిరెడ్డి అంజిరెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆందెపాక ఉమామహేశ్వర్, మహిళా అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, ఉపాధ్యక్షులు వసంత రెడ్డి, రమాదేవి, నాయకులు చేగోని మల్లేశ్ గౌడ్, కొత్తపేట ప్రభాకర్, యాదగిరి, గౌరి దేవి రాజు పాల్గొన్నారు.

లాభసాటి పంటలను సాగుచేసుకోవాలి



మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి నర్సింహా రావు

కందుకూరు, నవంబర్ 12 : రైతులు లాభసాటి పంటలను వేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి నర్సింహా రావు తెలిపారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం నూతన వంగడాలు, సాగు పద్ధతులు, వ్యవసాయ యంత్రాలు పనితీరుపై ' రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటలకు చీడ పురుగుల నివారణకు సరైన సమయంలో సరైన పద్ధతుల్లో మందులను వాడాలని సూచించారు. ఎప్పటి కప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. లైసెన్స్ పొందిన షాపుల వద్ద మందులు, ఎరువులను కొనుగోలు చేసి రశీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోస పోవద్దని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కృష్ణమోహన్, విస్తరణ అధికారులు లక్ష్మల్ల రాజు, జగదీశ్వర్ చారి, రాఘవేంద్రాచారి, శ్రీహరి, నయిమోద్దిన్, నర్మద, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు, నవంబర్ 12 : ప్రజలు అభివృద్ధికి సహకరించాలని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జంగారెడ్డి మాట్లాడుతూ.. సీఎం ముందుచూపుతో మండలంలో ఫోర్తుసిటీ ఏర్పాటు చేస్తున్నారని, దాంతో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ప్రపంచస్థాయిలో ముచ్చర్లలో సిల్క్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ సిటీ, ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకు వెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, కో- ఆర్డినేటర్ ఎండీ అజ్జల్ బేగ్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, బుక్క పాండురంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఢిల్లీ కృష్ణ, జగదీశ్, పరమేశ్, శ్రీరాములు, బాబు, శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

14 నుంచి గంథాలయ వారోత్సవాలు

బడంగ్‌పేట, నవంబర్ 12 : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 14న మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి, 20న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలపై అవగాహన కార్యక్రమాల్లో జిల్లా మేధావులు, విద్యా వంతులు పాల్గొనాలని కోరారు.

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కాంగ్రెస్ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను మంగళవారం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేశ్ నేత, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ఖిల్లా మైసమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పగిళ్ల భూపాల్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు శివ, పెద్దపూర సైదులు, సంగం రమేశ్, సాయికిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- ఆర్కేపురం

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం విజయలక్ష్మి

కరాటేలో సత్తా చాటారు..

సైదాబాద్, నవంబర్ 12 : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన మూడవ జాతీయస్థాయి కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్ పోటీల్లో మలకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. బాణమ్మ, శృతి సాధిక, బస్వ రాజ్, పవిత్ర బంగారు పతకాలు, వైష్ణవి, మాధురి రజత, జ్యోతి కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. మంగళవారం మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం నిర్మల, కరాటే మాస్టర్లు పిల్లి శ్రీనివాస్, సాయి, హనిష, సాయి శివాని పాల్గొన్నారు.

పొష్టికాహారం తీసుకోవాలి

అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఫార్మసీ కళాశాల విద్యార్థులు

కందుకూరు, నవంబర్ 12 : ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, పౌష్టికాహారం తీసుకోవాలని తిమ్మాపూరు మాజీ సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి కోరారు. వరల్డ్ ఇమ్యూనైజేషన్ డే నేపథ్యంలో గురునానక్ ఇన్‌స్టిట్యూట్, ఫార్మసీ కళాశాల బృందం మంగళవారం తిమ్మాపూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఇమ్యూనిటీ పెంపొందించే ఆహారం తీసుకోవాలని, డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకొని ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో - ఆర్డినేటర్ ప్రొ. వట్నాల ప్రణయ చెన్నయ్యగౌడ్, హెచ్ఎం శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సరికొండ వెంకటేశ్‌గౌడ్, పున్న జ్ఞానేశ్వర్, మంద యాదగిరి, డప్పు సురేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ల విషయంలో అప్రమత్తంగా ఉండండి

బడంగ్‌పేట, నవంబర్12 : చైన్ స్నాచర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని మీర్‌పేట సీఐ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మీర్‌పేట పీఎస్ పరిధిలోని కాలనీల్లో అనుమానాస్పదంగా కొత్తవ్యక్తులు కన్పిస్తే డయల్ 100కు, పోలీసులు గాని సమాచారమివ్వాలని సూచించారు. ముగ్గులు వేసేటప్పుడు కొత్త వ్యక్తులు అడ్రస్ అడిగితే చెప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలయాలకు వెళ్లేటపుడు ఆభరణాలు తక్కువగా ధరించాలని, మెడపై బంగారం కన్పించకుండా కొంగు, చున్ని కప్పుకోవాలని, సామూహికంగా వెళ్లాలన్నారు. స్కూల్ నుంచి పిల్లలను తీసుకువచ్చేటపుడు వెనుక ముందు గమనించుకుంటా పోవాలన్నారు. షాపుల దగ్గర వస్తువులు తీసుకునే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, షాపులో మహిళలున్నట్లయితే బయటకు వచ్చి వస్తువులు ఇవ్వకూడదన్నారు.

సత్యనారాయణ వ్రతాలు

పూజలు చేస్తున్న భక్తులు

మన్సూరాబాద్ : కార్తికమాసం సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి ఆలయంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ ని ర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గ ణేశ్‌యాదవ్ మాట్లాడుతూ.. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని 15న ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు బాల మురళీ శర్మ, ఆలయ కమిటీ స భ్యులు హన్మంతరావు, యాదగిరి, అ శోక్, రవి, లక్ష్మయ్య, కేశవులు పాల్గొన్నా రు.

నేడు వాహనాల వేలం

ఉప్పల్ / ఘట్‌కేసర్ : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన మూడు బైక్‌లను జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు ఉప్పల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.ఓంకార్ తెలిపారు. బుధవారం 11గంటలకు వేలంలో పాల్గొనవచ్చని చెప్పారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి మందడి సురేందర్ రెడ్డినగర్ కాలనీలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఘట్‌కేసర్‌లో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 8712658738 లో సంప్రదించాలన్నారు.

సమగ్ర సర్వేలో కుటుంబ వివరాలు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా, నవంబర్ 12: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక , ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన కుటుంబ వివరాలు అందజేశారు. సైనిక్‌పురిలోని తన నివాసానికి జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆధ్వర్యంలోని మంగళవారం ఎన్యుమరేటర్లకు సర్వేకు సంబంధించి కుటుంబ పూర్తి వివరాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

15న బాల సాహితీవేత్తలకు బహుమతులు

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 12 : తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని 15న శుక్రవారం సారస్వత పరిషత్తు ప్రాంగణంలో గల ఆడిటోరియంలో కోడూరి శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి విద్యార్థుల కథ, వచన కవిత, పద్య కవిత, చిత్రలేఖనం అంశాలలో రచనలు పంపించిన వారికి నగదు బహుమతులు, ప్రత్యేక ప్రశంస జ్ఞాపికలతో సత్కరిస్తామన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరుగనున్న ఈ కార్యక్రమంలో శాంతా-వసంతాట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కె.ఐ. వరప్రసాద రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారితో పాటు పలువురు బాల సాహితీవేత్తలు పాల్గొంటారని వెల్లడించారు. 6వ తరగతి నుండి10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతికోత్సవంలో పాల్గొని ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వేదికపై నిర్వహించనున్న పాటలు పోటీలు, వక్తృత్వం, పుస్తక సమిక్షా రచన, ఏకపాత్రాభినయం, వ్యాసరచన అంశాలలో ప్రతిభాపాటవాలను చాటుకుని బహుమతులను అందజేస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చునని చెన్నయ్య పేర్కొన్నారు.

నేడు గోపాలకృష్ణకు.. పురస్కారం

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 12 : పద్మభూషన్ ఎ.ఆర్. కృష్ణ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో 13న బుధవారం సాయంత్రం 6గంటలకు ఎ.ఆర్. కృష్ణ జయంతి సందర్భంగా ఎ. ఆర్. కృష్ణ-దుగ్గిరాల పురస్కారాన్ని నటులు గుమ్మడి గోపాలకృష్ణకు ప్రదానం చేయనున్నట్లు సమన్వయకర్త వి.సతీశ్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ టి.డి. జనార్దన్ అధ్యక్షతన జరగనున్న ఈ సభలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి, డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆచార్య డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, సీనియర్ జర్నలిస్టులు భగీరథ, మహ్మద్ రఫీ, సాహితీవేత్త బిక్కికృష్ణ తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. సిరిమువ్వ కల్చరల్ ఆధ్వర్యంలో మంజునాథ రచించి, దర్శకత్వం వహించిన థింక్.. నాటికను పలువురు నటీనటులు వేదికపై ప్రదర్శిస్తారని తెలిపారు.

మేరు కులస్తులకు రిజర్వేషన్లు కల్పించాలి

అబిడ్స్, నవంబర్ 12 : చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్తులకు వెనకబడిన తరగతుల స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని రాష్ట్ర మేరు సంఘం నాయకులు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను కోరారు. మంగళవారం మాసాబ్ ట్యాంక్‌లోని దామోదరం సంజీవయ్య భవన్‌లో రాష్ట్ర మేరు సంఘం నాయకులు కీర్తి రాజ్‌గోపాల్, దీకొండ నరసింగరావు, ఎస్‌బీ సంగేవార్, కిష్టారెడ్డి, పేట వెంకటేశ్, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, కె.వెంకటేశ్ బృందం నాయకులు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ.. నిరుపేదలైన మేరు కులస్తులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది లక్షల మేరు కులస్తులు ఉన్నారని, ఇందులో వృత్తి పని చేసే వారి సంఖ్య అధికంగా ఉంటుందని తెలిపారు. మేరు కులస్తులకు ప్రభుత్వ పరంగా రిజర్వేషన్‌లను కల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మేరు కులస్తులకు రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి అని, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో మేరు కులస్తులను ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వ పరంగా మేలు జరిగే విధంగా కృషి చేయాలని కోరారు.

అష్టలక్ష్మి ఆలయంలో లక్ష తులసి పూజ

కార్తికమాసోత్సవంలో భాగంగా మంగళవారం ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి పూజలు చేశారు. కార్తిక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన లక్ష తులసి పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోమ సురేశ్, కోశాధికారి ఐత అంజయ్యగుప్తా పాల్గొన్నారు.

- ఆర్కేపురం

PUBLIC NOTICE

General Public here by informed that my client entered into an Agreement of sale for the purchase of the schedule property from its owner and possessor Gammula Rajender @ Gumubula Rajender, S/o. G.Pratap Reddy, Aged 50 yrs., Occ: Service, R/o. Flat No. 202, Sree Vaishno Habitat, Padma Nagar Colony, Karmanghat Village, Saroornagar Mandal, R.R. District-500 079 for valuable consideration and paid considerable amount towards part sale consideration to Gammula Rajender @ Gumubula Rajender.

If any person[s] got any objection to the above sale transaction and got any right, title, prior agreement of sale, GPA and claims of whatsoever nature over the Schedule property, they may register their objections with supporting documents with the undersigned within [7] days from today, failing which my client shall proceed to complete the sale transaction in respect of Schedule Property and thereafter any objection of whatsoever kind shall be treated as null and void.

SCHEDULE OF THE PROPERTY

All that the land bearing Plot No. 41, admeasuring 311.1 Sq.yds. or 260.11 Sq.mtrs. in Sy.Nos. 60/M, 60/R, 60/Q & 60/L, situated at Ward No. 8, Block No. 3, Rest of area of Karmanghat Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, under G.H.M.C., L.B.Nagar Circle, Telangana and Bounded by:- NORTH: Plot No. 42, SOUTH: Plot No. 40, EAST: 40' Wide Road, WEST: Plot No. 43 & 52.

MITTAPALLY SRINIVAS, Advocate
2-41, Chamber No. 205,
Sai Nagar, Chaitanyapuri, Dilshuknagar, Hyderabad, **Tel.No: 9989047729.**
Date: 13-11-2024

15న మెగా జాబ్ మేళా

ఎల్బీనగర్ : ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 15న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ఎల్బీనగర్, మన్సూరాబాద్, హయత్‌నగర్, వనస్థలిపురం, హస్తినాపురం, సరూర్‌నగర్, చంపాపేట, లింగోజిగూడ డివిజన్లకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 15న ఎల్బీనగర్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 30 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, 1000 ఉద్యోగాలు ఉన్నాయని, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్కిల్ యూనివర్సిటీతో విద్యార్థులకు ఉపాధి

సుల్తాన్‌బజార్ : ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని తీసుకురావడం తో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు వస్తాయని నాగాలాండ్ ఐసీఎఫ్ఏఐ వైస్ చాన్సలర్ డాక్టర్ వీఆర్‌కే ప్రసాద్ అన్నారు. మంగళవారం మాసబ్ ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో పీజీ విద్యార్థులకు ఇండక్షన్ పొగ్రామ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరిశోధనలు, ఐటీ సెక్టార్ మీద దృష్టి సారించాలన్నారు. యూనివర్సిటీలో యూజీ, పీజీ విద్యార్థులకు ఇండక్షన్ పొగ్రామ్‌లను నిర్వహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే. లక్ష్మణ్‌నాయక్‌ను